పరామర్శ..

ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొంది కోలుకున్న లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను న్యూఢిల్లీలోని ఆమె నివాసంలో కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ పీవీ రవిశేఖర్ రెడ్డి కలిసి పరామర్శించారు. తిరుపతి వేంకటేశ్వరస్వామి కల్యాణ శాలువాతో సత్కరించి .. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

–వెంగళరావునగర్, సెప్టెంబర్ 30

3నుంచి నేషనల్ ఫ్లోర్ కర్లింగ్ చాంపియన్ షిప్ పోటీలు

చాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైన క్రీడా కారులు

హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 30: 3వ నేషనల్ ఫ్లోర్ కర్లింగ్ చాంపియన్ షిప్–2024 పోటీలు అక్టోబర్ 3 నుంచి 5 వరకు పుదుచ్చేరిలోని రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభం అవుతున్నాయని కర్లింగ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షుడు డాక్టర్ రొయ్యూరు సురేశ్, ప్రధాన కార్యదర్శి వసంత మాధురి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది క్రీడాకారులు ఎంపికైనట్లు తెలిపారు. బిఎం.పవన్‌కుమార్, ఎం.నాగ అక్షయ, పద్మజ, ఎం.లక్ష్మి, చైతన్య, జి.కృష్ణమూర్తి, ఆర్.ప్రత్యూష, వసంత మాధురి చాంపియన్‌షిప్ పోటీలో పాల్గొంటారన్నారు. ఇతర రాష్ట్రాలకు భిన్నంగా పోటీ ఇచ్చి తెలంగాణకు పతకాలను సాధించడమే లక్ష్యంగా ఆడుతామని చెప్పారు.

శంషాబాద్- షాబాద్ రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

- రూ.18 కోట్ల నిధులతో నాలుగు లైన్లు రోడ్డు
- రాళ్లగూడ ఔటర్‌రింగ్ రోడ్డు నుంచి ఓయాసిస్ పాఠశాల వరకు నిర్మాణం..

శంషాబాద్–షాబాద్ రోడ్డులో జరుగుతున్న వెడల్పు పనులు

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 30 : శంషాబాద్ – షాబాద్ రోడ్డు విస్తరణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. గతంలో రోడ్డు వెడల్పు పనుల కోసం గత ప్రభుత్వం ప్రాణాళికలు సిద్ధం చేయాలని కోరగా.. అర్‌అండ్‌బీ శాఖ అధికారులు సిద్ధం చేశారు. గత 9 నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకపోవడంతో పనులు ఆలస్యమయ్యాయి. గతంలో ఏర్పాటు చేసిన ప్రాణాళికతోనే ఇప్పుడు రూ.18 కోట్ల నిధులు మంజూరు చేశారు. దీంతో అదివారం పనులు ప్రారంభించారు. రోడ్డుకు ఇరువైపులా జేసీబీల సహాయంతో చదును చేస్తున్నారు. నాలుగు లైన్ల రోడ్డు పనులు త్వరలో పూర్తి చేస్తామని అధికారులు వివరిస్తున్నారు. నాలుగు లైన్ల రోడ్డు దాదాపు 65 ఫీట్ల వెడల్పు అవుతుందని అధికారులు తెలిపారు. రాళ్లగూడ ఔటర్ రింగ్ రోడ్డు నుంచి ఓయాసిస్ పాఠశాల వరకు నాలుగులైన్ల రోడ్డు పనులు పూర్తి చేస్తామని చెప్పారు.

భారీగా పెరిగిన వాహనాల రాకపోకలు

శంషాబాద్–షాబాద్ రోడ్డులో నిమిషానికి 80 నుంచి 100 వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. రోజురోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీని తగ్గించడం కోసం డబుల్ లైన్లుగా ఉన్న రోడ్డును నాలుగు లైన్లుగా పెంచుతున్నట్లు ఆర్‌అండ్‌బీ అధికారులు తెలిపారు. శంషాబాద్ ఆర్‌టీసీ బస్టాండ్ నుంచి రాళ్లగూడ మీదుగా ఓయాసిస్ పాఠశాల వరకు 5 కిలోమీటర్ల దూరం దాదాపు ఆర్ధగంటకు పైగా పడుతుందని పలువురు వాహనదారులు వివరిస్తున్నారు. రోడ్డును విస్తరించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చేయాలని కోరారు.

రూ.18 కోట్లతో నిర్మాణం..

రూ.18 కోట్ల నిధులు మంజూరు కావడంతో శంషాబాద్–షాబాద్ రోడ్డు పనులు ప్రారంభించాం. రాళ్లగూడ ఔటర్‌రింగ్ రోడ్డు నుంచి ఓయాసిస్ పాఠశాల వరకు 65 ఫీట్ల వెడల్పుతో నాలుగు లైన్లు రోడ్డు పూర్తి చేస్తాం.

– విజయ్, అర్‌అండ్‌బీ శాఖ ఏఈ

2025 పండుగల తేదీలు ఖరారు

వేదాంతచార్య పీఠ ఆస్థాన సిద్ధాంతులు కృష్ణమాచార్య సిద్ధాంతి

ఎన్ఎస్ఎస్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమాచార్య సిద్ధాంతి

హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 30: సనాతన శాస్త్ర ప్రమాణాల ఆధారంగా విశ్వావసు సంవత్సర (2025–2026)లో జరగబోయే సాధారణ పండుగలు, విశేష పర్వదినాల తేదీలను నిర్ణయించినట్లు వేదాంతచార్య పీఠ ఆస్థాన సిద్ధాంతులు ఉ.వే.తి.న.చ. సంపత్కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి, శ్రీవైష్ణవ ఆగమ సంప్రదాయ సేవా సమితి (శ్వాస్) అధ్యక్షుడు యాదగిరి స్వామి తెలిపారు. సోమవారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ .. ఇటీవల శంషాబాద్‌లోని ముచ్చింతల్‌లో చిన్న జీయర్‌స్వామి సమక్షంలో విశ్వావసు పంచాగ సిద్ధాంత నిర్ణాయక సభ జరిగిందని, ఈ సభకు ఉభయ తెలుగు రాష్ట్రాలోని దివ్య క్షేత్రాల ఆస్థాన సిద్ధాంతులు, వివిధ పీఠాల ఆస్థాన సిద్ధాంతులు, ఇతర ప్రముఖ సిద్ధాంతులు .. మొత్తం 76 మంది హాజరై సమాజ శ్రేయస్సు, సనాతన ధర్మ వ్యాప్తిపై విపులంగా చర్చించినట్లు చెప్పారు. పండుగల విషయంలో గందరగోళ పరిస్థితి తలెత్తకుండా ఉండేందుకు అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని, సంప్రదాయ సిద్ధాంతాలను పాటిస్తూ , సమాజానికి, ప్రభుత్వానికి మేలు జరిగేలా సమష్టి నిర్ణయం తీసుకున్నట్లు .. ఉభయ తెలుగు రాష్ట్రాల సీఎంలను కలిసి తాము తీసుకున్న నిర్ణయాలు తెలిపి ఆమోద పత్రాలను అందజేస్తామని వారు వెల్లడించారు.ఈ సమావేశంలో ప్రతినిధులు వెంకట కిశోర్, సౌమిత్రి శ్రీధర్‌స్వామి, వరదస్వామి, వేణుస్వామి, ఆచార్య ఆత్రేయ, గోవర్ధనం, వెంకట రమణాచార్య , తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులపై వివక్ష తగదు

సీపీఐ రాష్ట్ర నేత బాలనరసింహ, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్

హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 30: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితులపై వివక్ష చూపడం తగదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ విమర్శించారు. సోమవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్ రెడ్డి భవన్‌లో దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్‌పీఎస్) రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 10 ఏండ్లుగా మోదీ ప్రభుత్వం పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి రాజ్యాంగానికి వ్యతిరేకంగా పాలన చేస్తూ ప్రజల హక్కులు,స్వేచ్ఛను కాలరాస్తున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ మాసంలో హైదరాబాద్‌లో జరిగే ఆల్ ఇండియా దళిత్ రైట్ ముమెంట్ జాతీయ మహా సభలకు సిద్ధం కావాలని దళితులకు పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో డీహెచ్‌పీఎస్ నాయకులు ఏసురత్నం, లక్ష్మణ్, శ్రీనివాస్, జె.రాజు, కె.సహదేవ్, జెర్రిపోతుల కుమార్, లక్ష్మీపతి, మద్దెల దినేశ్, రాజయ్య, మంద సుదర్శన్, రాజన్న, తిరుపతి, భూమేశ్వర్, మల్లేశం, దండు రమేశ్, మనోహర్,రామన్న, తదితరులు పాల్గొన్నారు.

అన్ని పార్టీల్లో అగ్రకులాలవారే పాలకులు

ఆలిండియా బ్యాక్‌వర్డ్ పీపుల్స్ సునామీ పార్టీ అధ్యక్షుడు భూపాల్‌గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న భూపాల్‌గౌడ్

ఖైరతాబాద్, సెప్టెంబర్ 30 : దేశంలో ఎక్కడైనా అగ్రకులాల వారే పాలిస్తున్నారని, ఎస్సీ, ఎస్టీ, బీసీలను కార్యకర్తలుగా, పార్టీ జెండాలు మోసేవారీగా ఉయోగించుకుంటున్నారని ఆలిండియా బ్యాక్‌వర్డ్ పీపుల్స్ సునామీ పార్టీ అధ్యక్షుడు భూపాల్‌గౌడ్ అన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో అగ్రకులాల వారే నాయకులుగా ఉంటున్నారని, పేద ప్రజల పార్టీ అనే చెప్పుకునే సీపీఐ, సీపీఎంలో కూడా వారిదే ఆధిపత్యమని చెప్పారు. తెలంగాణలోనూ అప్రజాస్వామ్య పాలన నడుస్తున్నద న్నారు. హైడ్రా పేరిట హైడ్రామా నడుస్తున్నదని, ఆక్రమణలకు పాల్పడిన అగ్రకులాలవారికి నోటీసులు ఇస్తున్నారని, ఎస్సీ, బీసీ, ఎస్టీలకు నోటీసులు ఇవ్వకుండా అన్యాయంగా వారిని ఖాళీ చేయమంటున్నారని మండిపడ్డారు.

ఆన్‌లైన్‌లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డు

జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 30: వయోవృద్ధులు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డును ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకుగానూ ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన వెబ్‌సైట్‌ను సందర్శించాల్సి ఉంటుంది. ఈ వెబ్‌సైట్‌లో 70 ఏండ్లు పైబడిన సీనియర్ సిటిజన్స్ స్వీయ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా https//abdm.gov.in/ వెబ్‌సైట్‌లో ఆధార్ కార్డు, రేషన్ కార్డు పీఎంజేఏవై కియోస్క్‌లో ధ్రువీకరించాల్సి ఉంటుంది. దీంతోపాటు కుటుంబ వివరాలు.. ఇతర పత్రాలుంటే వాటిని కూడా పొందుపరచాల్సి ఉంటుంది. ధ్రువీకరణ ప్రక్రియ పూర్తిచేస్తే ఏబీ–పీఎంజేఏవై గుర్తింపు కలిగిన (ఐడీ) కార్డు వెంటనే జారీ అవుతుంది. ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన కవరేజి కింద ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలకు అర్హత పొందుతారు.

తిరుమల లడ్డూ వివాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 30: తిరుమల లడ్డూ వివాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆరాంఘర్ చౌరస్తాలో రాష్ట్రవ్యాప్త నిరసన ప్రదర్శనను విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. తిరుపతి లడ్డూ వివాదంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. హిందూ దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనం వైదొలగాలని, పూజ్య పీఠాధిపతులు, స్వామీజీలు, ఆధ్యాత్మిక, సామాజికవేత్తలతో ధార్మిక పరిషత్‌ను ఏర్పాటు చేసి.. దేవాలయ వ్యవస్థను నిర్వహించాలన్నారు. అన్యాక్రాంతమైన దేవాలయ భూములను స్వాధీనం చేసుకోవాలని, స్థిర, చర ఆస్తులను పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వామీజీ దుర్గానంద పూరి, వీహెచ్‌పీ సిటీ వైస్ ప్రెసిడెంట్ పాండుచారి, ముకేశ్‌యాదవ్, బజరంగ్‌దళ్ సిటీ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ దీపక్, శ్రీను, మహేందర్, అజయ్, సాయి, శ్రీకాంత్, నారగూడెం మల్లారెడ్డి, మల్లేశ్, సురెడ్డి వినయ్‌రెడ్డి, సంతుగౌడ్, శ్రీకాంత్, పాండుయాదవ్, భాస్కర్, బొక్క బాల్‌రెడ్డి, విజయ్‌కుమార్, ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ, వీహెచ్‌పీ సభ్యులు పాల్గొన్నారు.

నిమ్స్‌లో ఉద్యోగుల పదవీ విరమణ..సన్మానం

నిమ్స్‌లో సోమవారం పలువురు ఉద్యోగులు పదవీ విరమణ చేశారు. వారిని డైరెక్టర్ బీరప్ప ఘనంగా సన్మానించారు. ఆస్పత్రి మొదటి అంతస్తులోని లెర్నింగ్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ లక్ష్మీభాస్కర్, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతివీర్ తదితరులు పాల్గొన్నారు.

– ఖైరతాబాద్, సెప్టెంబర్ 30

అసలైన లబ్ధిదారులకు 'డబుల్' ఇండ్లు కేటాయించాలి

రహ్మత్‌నగర్ డివిజన్ , కమలానగర్‌లో అసలైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ గృహాలు కేటాయించాలని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అర్హులకు కేటాయించిన తరువాత మిగతా వాళ్లకు కేటాయించాలని కోరుతూ సోమవారం ఆయన.. జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని కలిసి వినతిపత్రం అందజేశారు. కమలానగర్‌లో గతంలో కేటాయించిన లబ్ధిదారులతో పాటు పెండింగ్‌లో ఉన్న అర్హులకు కూడా డబుల్ బెడ్ రూమ్‌ల కేటాయింపు చేపట్టాలని కోరారు. అలాగే జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

– జూబ్లీహిల్స్, సెప్టెంబర్30

దేశ నిర్మాణానికి సివిల్ సర్వీసెస్ దోహదం

ఐఆర్ఎస్ అధికారి శశికాంత్

ఖైరతాబాద్ సెప్టెంబర్ 30 : దేశ నిర్మాణానికి సివిల్ సర్వీసెస్ ఎంతో దోహదపడుతుందని ఐఆర్ఎస్ అధికారి వి.శశికాంత్ తెలిపారు. ఖైరతాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ కళాశాలలో సివిల్ సర్వీసెస్‌పై అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శశికాంత్ .. విద్యార్థులకు సివిల్ సర్వీసెస్ పరీక్షలకు ఎలా దరఖాస్తు చేసుకోవాలి, ఎలా సన్నద్ధం కావాలి, పరీక్షలు, సెలెక్షన్ ఏ విధంగా ఉంటాయనేదానిపై అవగాహన కల్పించారు. ముందుగా మొబైల్ వాడకాన్ని తగ్గించుకొని చదువుపై శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం రిఫ్లెక్షన్ ఐఏఎస్ అకాడమీ వ్యవస్థాపక డైరెక్టర్ రమణ ముప్పాళ్ల మాట్లాడుతూ..2030 నాటికి వంద మంది ఐఏఎస్, ఐపీఎస్‌లను తయారు చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ జి. వివేకానంద మార్గదర్శకంలో న్యూఢిల్లీ, హైదరాబాద్‌కు చెందిన అత్యుత్తమ ఫ్యాకల్టీ ద్వారా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఐఐఎంసీ కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్, తదితరులు పాల్గొన్నారు.

పదవీ విమరణ..

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 30: నార్సింగి మున్సిపాలిటీ అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీధర్‌గౌడ్ సోమవారం పదవీ విమరణ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కృష్ణ మోహన్‌రెడ్డి ..శ్రీధర్‌గౌడ్‌ను సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారి మణిహారిక, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులంతా సంఘటితంగా పోరాడాలి

సీఐటీయూ నేతలు

కాటేదాన్ స్వప్న థియేటర్ చౌరస్తా నుంచి 'చలో లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి' కార్యక్రమానికి ర్యాలీగా బయలుదేరుతున్న నాయకులు, కార్మికులు

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 30: కార్మికులంతా సంఘటితంగా తమ హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అలీ దేవేందర్, జాజాల రుద్రకుమార్‌లు అన్నారు. రాజేంద్రనగర్ మండలం, కాటేదాన్ క్లస్టర్ సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బచ్చలకూర స్వామి, కార్యదర్శి వెంకటయ్య, శ్రీనివాస్, క్లస్టర్ కోశాధికారి భాస్కర్‌ల అధ్యక్షతన 'చలో లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి'కి బయలుదేరి వెళ్లారు. కాటేదాన్ పారిశ్రామికవాడ ప్రాంతంలోని స్వప్న థియేటర్ చౌరస్తా నుంచి ద్విచక్ర వాహనాలు, ఆటోలు, క్యాబ్‌లతో ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా అలీ దేవేందర్, జాజాల రుద్రకుమార్‌లు మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ వర్కర్స్ నాన్ పర్మినెంట్ ఎంప్లాయీస్ అందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో ఎనిమిది గంటల పని దినం అమలు కావట్లేదని, 12 గంటల పని చేయిస్తున్నారని .. వెంటనే విజిట్‌చేసి సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు. మహిళా కార్మికులకు రెస్ట్ రూమ్‌లు, పసిపిల్లలకు క్రేజ్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాజేంద్రనగర్ మండల నాయకులు ముజుబ్‌ఖాన్, తోఫిక్, నరేశ్, అక్రమ్, శివ, తిరుమలేశ్, వెంకట్‌రెడ్డి, హైమావతి, యాదమ్మ, మల్లేశ్, ప్రవీణ్, సచిన్, శ్రీనివాస్‌తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

గాయత్రి(ఫైల్)

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 30 : ఓ మహిళ అదృశ్యమైన సంఘటన శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి వివరాల ప్రకారం.. మండలంలోని నర్కూడ గ్రామానికి చెందిన బల్లెపు వెంకటేశ్, గాయత్రి దంపతులు. సెప్టెంబర్ 28న మధ్యాహ్నం గాయత్రి కడుపునొప్పి వస్తుందని చెప్పగా.. వెంకటేశ్ టాబ్లెట్ తీసుకురావడం కోసం బయటకు వెళ్లి.. తిరిగి వచ్చే సరికి ఇంట్లో లేదు. స్థానికంగా గాలించినా ఆచూకీ లభించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కృషి,పట్టుదలతో చదివితే సివిల్స్‌లో విజయం సాధ్యం

హిమాయత్‌నగర్,సెప్టెంబర్30: కృషి, పట్టుదలతో పాటు ప్రణాళికంగా చదివితే సివిల్స్‌లో సులభతరంగా విజయం సాధించవచ్చని సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ బాలలత అన్నారు. సోమవారం నారాయణగూడలోని బాబు జగ్జీవన్‌రామ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. సమయాన్ని వృథా చేయకుండా నిత్యం క్రమం తప్పకుండా చదివితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం కష్టమేమి కాదన్నారు. జీవితంలో పరిష్కారం లేని సమస్య అంటూ ఉండదని, అందివచ్చిన అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులకు పలు సందేహాలను ఆమె నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ కుమార్, సోహం లీడర్ షిప్ ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ నారాయణ,ప్రతినిధి సహదేవ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి..

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 30: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.ధనుంజయ్ కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన ..రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ఉపకమిషనర్ రవికుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. మార్కండేయనగర్ కాలనీలో డ్రైనేజీ, తాగునీరు, స్ట్రీట్ లైట్స్, సీసీ రోడ్లు , తదితర సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీని కారణంగా రోడ్లపై వెళ్లే ప్రజలు అనేక ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. కార్యక్రమం లో ఆర్గనైజింగ్ సెక్రటరీ మాడిశెట్టి శ్రీనివాస్, పాండు, నర్సింహ, రత్న మ్మ, లలిత, విజయ లక్ష్మి పాల్గొన్నారు.

సందడి చేసిన కమిటీ కుర్రోళ్లు టీమ్

సోమాజిగూడలోని రెజెన్సీ కాలేజీ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ అండ్ హోటల్ మేనేజ్‌మెంట్‌లో సోమవారం 'తెలుగు తరంగం' పేరుతో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ ఆకట్టుకున్నది. మేనేజ్‌మెంట్ విద్యార్థులు 150 రకాల వంటకాలను వండి ప్రదర్శించారు. ఈ ఫుడ్ ఫెస్టివల్‌లో ' కమిటీ కుర్రోళ్లు' మూవీ టీం సందడి చేసింది.

– ఖైరతాబాద్, సెప్టెంబర్ 30

లేక్ పార్కును సందర్శించిన అధికారులు

'నమస్తే' ఎఫెక్ట్

ఖైరతాబాద్‌లోని లేక్ వ్యూ పార్కును జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులు సందర్శించారు. 'లేక్ వ్యూ పార్కులోకి మురుగునీరు' అనే శీర్షికతో 'నమస్తే తెలంగాణ' పత్రికలో వచ్చిన కథనానికి ఆయా శాఖల అధికారులు కదలివచ్చారు. పార్కులో మురుగునీరు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై పరిశీలన చేశారు.

– ఖైరతాబాద్, సెప్టెంబర్ 30

మూడు ముక్కలాట.. ఐదుగురు అరెస్టు

ఖైరతాబాద్, సెప్టెంబర్ 30 : మూడు ముక్కలాట ఆడుతున్న ఆరుగురిని పంజాగుట్ట పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ ప్రదీప్ తెలిపిన వివరాల ప్రకారం.. బీఎస్ మక్తాలోని హరిగేట్ వద్ద సచివాలయంలో ఔట్ సోర్సింగ్ అటెండర్‌గా పనిచేస్తున్న సంగం పవన్‌కుమార్ తన ఇంట్లో మూడుముక్కలాటను నిర్వహిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఆ ఇంటిపై దాడి చేశారు. పవన్‌తో పాటు రావుల కృష్ణమూర్తి, బి. ఆనంద్‌కుమార్, పస్పుల రఘు, కందూరి శేఖర్‌లను పట్టుకున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ముగిసిన పోషణమాసం

జూబ్లీహిల్స్,సెప్టెంబర్30: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ఆయా సెంటర్లలో నెలరోజులుగా నిర్వహిస్తున్న పోషణమాసం సోమవారంతో ముగిసింది. పోషకాహార లోపంతో చిన్నారుల్లో అనారోగ్య సమస్యలు రాకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే ఆకుకూరలు, చిరు ధాన్యాలపై ఈ నెలరోజుల పాటు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాల్లో తక్కువ బరువున్న చిన్నారులు.. అతి తక్కువ బరువున్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ గ్రోత్ మానిటరింగ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆయా పిల్లల బరువు, చేతి చుట్టుకొలత, ఎత్తు ఆధారంగా పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే వాటితోపాటు.. పోషకాలు నష్టపోకుండా ఆహారాన్ని తయారు చేసుకోవడంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు బంజారాహిల్స్ సెక్టార్ సూపర్‌వైజర్ ఆర్.జ్యోతి తెలిపారు. ఖైరతాబాద్ ప్రాజెక్ట్‌లోని బంజారాహిల్స్, బోరబండ, రహ్మత్‌నగర్, షేక్‌పేట్, అమీర్‌పేట్ సెక్టార్‌లలో పోషణమాసం కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా సోమవారం అన్ని కేంద్రాల్లో పోషణ మాసం ప్రతిజ్ఞ చేపట్టారు.

సెంటర్ స్ట్రీట్ లైట్లతో సుందరీకరణ పనులు

జూబ్లీహిల్స్,సెప్టెంబర్30: సెంట్రల్ లైటింగ్‌తో 92వ డివిజన్‌లో వీధి దీపాల సుందరీకరణ పనులు చేపట్టనున్నట్లు వెంకటేశ్వర కాలనీ కార్పొరేటర్ మన్నె కవితా గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొత్తగా చేపట్టనున్న సెంట్రల్ స్ట్రీట్‌లైట్ ఫోల్స్ పనులను అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్–1 తో పాటు 9 జంక్షన్ నుంచి రాయల్ సెలబ్రేషన్స్ మీదుగా రోడ్ నంబర్–7 లోని కల్ప స్కూల్ వరకు సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డీఈ చైతన్య, ఏఈ సతీశ్, ఎలక్ట్రికల్ ఏఈ సుష్మా, సూపర్‌వైజర్ అనిల్, ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్ , తదితరులు పాల్గొన్నారు.

పొదుపుతో భవిష్యత్‌కు బంగారు బాట

వెంగళరావునగర్,సెప్టెంబర్ 30: పొదుపుతో భవిష్యత్‌కు బంగారు బాట అవుతుందని వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ అన్నారు .సోమవారం డివిజన్‌లో డ్వాక్రా గ్రూపుల మహిళల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రేపటి మన పిల్లల భవిష్యత్ అవసరాలు, ఉజ్వల భవిష్యత్ కోసం డబ్బును పొదుపు చేసి దాచుకోవాలని సూచించారు. అక్రమాలకు తావివ్వకుండా డ్వాక్రా గ్రూపులు నిర్వహించుకోవాలని సూ చించారు. ఈ సమావేశంలో డ్